రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, ఏప్రిల్ 26: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రం అంతరాలయంలోని మూలవరులకు అర్చకులు శుక్రవారం సర్వాంగ స్వర్ణ కవచాలను ధరింపజేశారు. నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి

రామయ్య సన్నిధిలో జడ్జి జగజ్జీవన్ కుమార్

భద్రాచలం సీతారామచంద్రస్వామిని శుక్రవారం ఖమ్మం జిల్లా జడ్జి బీఎస్ జగజ్జీవన్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని, అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అర్చకులు అందజేశారు.

అన్నదానానికి రూ.50వేల విరాళం

విరాళం ఇస్తున్న నండూరి దంపతులు

భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమానికి విజయవాడ గీతామందిరం వాస్తవ్యులు నండూరి సాయిబాబు-వెంకట సత్యవాణి దంపతులు శుక్రవారం రూ.50వేలు విరాళంగా ఇచ్చారు. ఉదయం స్వామి వారిని దర్శించుకుని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారికి విరాళం అందించి రసీదు, సన్మానం అందుకున్నారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పంచామృతాభిషేకం జరుపుతున్న అర్చకులు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 26: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీకనకదుర్గ అమ్మవారికి అర్చకులు శుక్రవారం పంచామృతాభిషేకం జరిపారు. ఆలయంలోని మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు చేపట్టారు. పంచహారతుల కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి జగ్జీవన్‌కుమార్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ర్యాంకర్లకు అభినందన

విద్యార్థినులను అభినందించిన పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, ఏప్రిల్ 26: జేఈఈ మెయిన్స్‌లో మంచి ర్యాంక్ సాధించిన స్థానిక లిటిల్ ఫ్లవర్స్ కళాశాల విద్యార్థినులు సాహితి, నీహారికను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ శుక్రవారం తన చాంబర్‌లో అభినందించారు. కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్‌బాబు, విద్యార్థినుల తల్లిదండ్రులు, గణితం అధ్యాపకుడు బషీర్ పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంకుకు మరమ్మతులు

పైపులకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

రామవరం, ఏప్రిల్ 26 : సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని మున్సిపాలిటీ రామవరం పంజాబ్‌గడ్డలో ఉన్న వాటర్‌ట్యాంకును సింగరేణి యాజమాన్యం మరమ్మతులు చేయించింది. గత 20 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వాటర్ ట్యాంకు పైపులు తప్పుపట్టి ఉండటాన్ని గమనించి వాటర్ లీకేజీలను అరికట్టేందుకు యాజమాన్యం పూనుకుంది. వేసవిలో ప్రజలకు నీటి కష్టాలు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. కౌన్సిలర్ జమలయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవతో మరమ్మతులు చేయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాడైపోయిన పైపుల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి మంచినీటిని అందించాలని కోరారు.

షవర్లు ఏర్పాటు చేయించాలి

రామవరం, ఏప్రిల్ 26 : స్విమ్మింగ్‌పూల్‌లో స్నానాల షవర్లు లేకపోవడంతో చర్మ వ్యాధులు చెందే అవకాశం ఉందని స్విమ్మింగ్‌కు వచ్చే స్విమ్మర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏరియాలోని గౌతంపూర్‌లో సింగరేణి యాజమాన్యం కార్మికులు, వారి పిల్లల కోసం స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసింది. స్విమ్మింగ్‌కు వచ్చే వారు ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్నానాల గదిలో స్విమ్మింగ్‌కు ముందు, స్విమ్మింగ్ చేసిన తర్వాత సాన్నానాలు చేస్తారు. వీరికోసం ఏర్పాటు చేసిన స్నానాల గదుల్లో ఉన్న షవర్లు, ట్యాపులు పని చేయకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై యాజమాన్యం దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రూ.70 వేలు సీజ్

మహిళ వద్ద నగదు స్వాధీనపరుచుకుంటున్న త్రీ టౌన్ పోలీసులు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 26 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదుని శుక్రవారం త్రీటౌన్ పోలీసులు సీజ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఓటర్లు ప్రలోభాలకు అక్రమ నగదు, మద్యం రవాణాలను అరికట్టేందుకు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానస్పదంగా వెళ్తున్న ఓ మహిళను తనిఖీ చేయడంతో ఆమె వద్ద రూ.70 వేలు ఉన్నట్లు గుర్తించారు. నగదుని స్వాధీనపరుచుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందానికి అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. తనిఖీల్లో ఎస్సై విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కాంగ్రెస్‌ను నమ్మొద్దు.. మరోసారి మోసపోవద్దు..

- హామీలు ఏమయ్యాయని నిలదీయండి
- బీఆర్ఎస్‌ను గెలిపించండి
- ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

ములకలపల్లి, ఏప్రిల్ 26: ''కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేశారు, మోసపోయారు. ప్రజలను దగా చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు పార్లమెంట్ ఎన్నికల రూపంలో మరో అవకాశం వచ్చింది. హామీలన్నీ ఎందుకు అమలు చేయలేదో ఆ పార్టీ నాయకులను ప్రశ్నించండి, నిలదీయండి. జనరంజక పాలన అందించిన బీఆర్ఎస్‌ను గెలిపించండి'' అని, ప్రజలకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. వారు శుక్రవారం ములకలపల్లిలో రోడ్ షో నిర్వహించారు. వ్యవసాయాన్ని, రైతులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు రెండులక్షల రూపాయల రుణ మాఫీ ఎందుకు చేయలేదని, మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లపాటు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు గోస పడ్డారని అన్నారు. ఆనాటి గడ్డు కాలాన్ని మళ్లీ తెచ్చుకోవద్దని కోరారు. 'కేంద్రంలో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ.. తెలంగాణకు ఒక్కటంటే ఒక్క మంచి పని చేసిందా?' అని ప్రశ్నించారు. బీజేపీకి ఓట్లేస్తే.. మోరీలో వేసినట్లేనని అన్నారు. తెలంగాణ వాణిని పార్లమెంటులో వినిపించగలిగేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. దండగలాంటి వ్యవసాయాన్ని పండుగగా మార్చిన, గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన బీఆర్ఎస్‌ను ఆదరించాలని, కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, నాయకులు రావు జోగేశ్వరరావు, సున్నం నాగమణి, వగ్గెల పూజ, కూరాకుల నాగభూషణం, మోరంపూడి అప్పారావు, మట్ల నాగమణి, బైటి రాజేష్, వడే నాగరాజు, సున్నం సుశీల, నందమూరి సురేష్, పామర్తి వెంకటేశ్వరావు, తుర్రం శ్రీను, కొమల్ల దుర్గాప్రసాద్, తాటి ప్రవీణ్, నందు, కృష్ణయాదవ్, సూరం పుల్లారావు, పొక్కిలి రాజా, జైభీమ్ నరసింహ, గూడపాటి సురేష్ పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం అధికారిని కలిసిన ఎస్పీ

గోపాల్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీ

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 26 : లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాకు వచ్చిన ఎన్నికల సంఘం అధికారిని జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు శుక్రవారం మర్యాపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల వ్యవ పరిశీలకులుగా జిల్లాకు రామ్‌కుమార్ గోపాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వచ్చిన ఆయన్ని ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు. జిల్లాలో జరుగుతున్న ఏర్పాట్లు, ఇక్కడి పరిస్థితులను ఎస్పీని అడిగి తెలుసుకున్నారు.

మతోన్మాద శక్తులకు సవాల్ విసిరిన ప్రబీర్

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 26 : మతోన్మాద శక్తులకు సవాల్ విసురుతూ రచయిత ప్రబీర్ 'అలుపెరుగని పోరాట యోధుడు' పుస్తకాన్ని రచించారని, వామపక్షాలు, అభ్యుదయ, ప్రగతిశీల భక్తులే లక్ష్యంగా అక్రమ అరెస్టులు, అక్రమ కేసులను ఈడీ, ఐటీ, సీబీఐల ద్వారా మోపుతున్న బీజేపీ అరాచకాలను స్పష్టంగా తెలిపారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లా సీపీఎం కార్యాలయంలో అన్నవరపు కనకయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన పుస్తకావిష్కరణలో కూనంనేని మాట్లాడారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పెట్టిన ఎమర్జెన్సీ నుంచి నేటి నరేంద్రమోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ వరకు ఉన్న రాజకీయ, సామాజిక పరిస్థితులను ఈ బుక్‌లో వివరించారన్నారు. వృత్తిరీత్యా సాంకేతిక నిపుణులుగా, సైన్స్ కార్యకర్తగా పనిచేస్తూ రాజకీయాలను అనుసంధానం చేశారన్నారు. కార్యక్రమంలో పుస్తక అనువాదకులు బోడపట్ల రవీందర్, జిల్లా సీపీఐఎంఎల్ మాస్‌లైన్ కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఐఎంఎల్ చంద్రన్నవర్గం జిల్లా నాయకుడు సురేందర్, ఐలు జిల్లా కార్యదర్శి రమేశ్‌కుమార్ మక్కడ్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేశ్, జిల్లా కమిటీ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, నబీ, దొడ్ల రవికుమార్, రమేశ్, రచయితలు కవులు మండవ సుబ్బారావు, సిరంశెట్టి కాంతారావు, రాజేందర్, పుల్లయ్య, చార్వాక, పార్టీ నాయకులు నాగేశ్వరరావు, వీరన్న, కృష్ణ, సత్య, వాణి పాల్గొన్నారు.

మావోయిస్టు పార్టీ నాయకుల లొంగుబాటు

చెక్కు ఇస్తున్న ఏఎస్పీ పరితోశ్ పంకజ్

భద్రాచలం, ఏప్రిల్ 26: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా నెమలగూడ గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ మిలీషియా కమాండర్, డీఏకేఎంఎస్ అధ్యక్షురాలు లొంగిపోయినట్లు భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్ తెలిపారు. ఆయన శుక్రవారం ఏఎస్పీ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. పోలీస్ శాఖ చేపట్టిన 'ఆపరేషన్ చేయూత'తో ఎంతో మంది మావోయిస్టులు లొంగిపోవడం శుభ పరిణామమని అన్నారు. మావోయిస్టు పార్టీ ఇప్పటికే ప్రజాదరణ కోల్పోయిందని, దీనిని గ్రహించిన నాయకులు-సభ్యులు జన జీవన స్రవంతిలో కలవాలనుకుంటున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే దళ కమాండర్ పొడియం ఇడుమయ్య, డీఏకేఎంఎస్ అధ్యక్షురాలు ఉయికే ముత్యాలక్క శుక్రవారం లొంగిపోయినట్లు చెప్పారు. 2011లో మిలీషియా సభ్యుడిగా చేరిన ఇడుమయ్య, 2022లో నెమలగూడ ఆర్పీసీకి మిలీషియా కమాండర్‌గా నియమితుడయ్యాడని చెప్పారు. ముత్యాలక్క కూడా నెమలగూడ ఆర్పీసీ డీఏకేఎంఎస్‌లో సభ్యురాలిగా, ఆ తర్వాత అధ్యక్షురాలిగా చేసిందని చెప్పారు. ఆదివాసీ గిరిజన బాలబాలికలను మావోయిస్టు పార్టీలోకి బలవంతంగా చేరుస్తున్నారని, ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ ఏ రూపంలోనూ సహకరించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతూ హక్కులను కాపాడుకోవాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జన జీవన స్రవంతిలో కలవాలనుకునే మావోయిస్టులు నేరుగాగానీ, బంధు మిత్రుల ద్వారాగానీ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో/పోలీస్ ఉన్నతాధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన నాయకులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం చెక్కు అందించారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు

పామాయిల్ తోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి కే.సూర్యనారాయణ

జూలూరుపాడు, ఏప్రిల్ 26 : ఆయిల్‌పాం సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి కే.సూర్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని గుండెపుడి, పడమటనర్సాపురం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పాం తోటలను శుక్రవారం రైతులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బిందు సేద్యం ఉపయోగాలపై రైతులకు వివరించారు. గోద్రేజ్ కంపెనీ సహకారంతో రైతులకు జీలుగు విత్తనాలు, అబలేషన్ పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో హార్టీ కల్చర్ ఆఫీసర్ శాంతిప్రియ, గోద్రేజ్ ఏరియా మేనేజర్ రాధాకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ రాము, కేతాన్, సాయికిరణ్, విశ్వ, శ్రీనివాసరెడ్డి రైతులు పాల్గొన్నారు.

రహదారిని తెరిపించాలని వినతి

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పాల్వంచ, ఏప్రిల్ 26 : పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ నడిబొడ్డున పలు కాలనీలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులను కలిపే ప్రధాన రహదారిని మూసివేసే అర్హత అటవీశాఖకు ఎక్కడిదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం ప్రశ్నించారు. స్థానిక ఫారెస్టు రోడ్‌లో అటవీశాఖ అక్రమంగా బారికేడ్లతో రహదారిని మూసివేసిన విషయం తెలుసుకున్న నాయకులు రహదారిని పరిశీలించి స్థానికులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం రహదారిని తెరిపించాలని వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, అడుసుమల్లి సాయిబాబా, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, పద్మజ, కనగారపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి

ఇంటింటికి తిరిగి తాగునీటి సమస్యను అడిగి తెలుసుకుంటున్న అధికారులు

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 26 : వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 8, 10, 11, 12వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. నీటి సరఫరా, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. నీటిసరఫరా, పారిశుధ్య పనులపై సిబ్బందికి తగిన సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. నీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, వేసవిలో తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూస్తున్నామన్నారు. ప్రజల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. అవసరం మేరకే నీటిని వినియోగించాలని, వృథా చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ, నీటిసరఫరా సిబ్బంది, జవాన్ పాల్గొన్నారు.

విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ

దమ్మపేట, ఏప్రిల్ 26: కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టి, దేశాన్ని ముక్కలు చేసి అధికారం కాపాడుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. మండలంలోని వడ్లగూడెం శివారులోని దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రులిద్దరూ శుక్రవారం పూజలు చేశారు. అనంతరం, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం పదేళ్లలో చేసిందేమీ లేదన్నారు. నాయకులు మువ్వా విజయ్‌బాబు, పిడమర్తి రవి, జూపల్లి రమేష్, ఎంపీపీ సోయం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'హస్తం'లో అసంతృప్తి

టీపీసీసీ మెంబర్ జేబీ శౌరి

సమావేశంలో మాట్లాడుతున్న జేబీ శౌరి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 26 : అధికారం చేపట్టిన 'హస్తం'పార్టీలో అసంతృప్తి మొదలైందని, అధికారం లేనప్పుడు తమపై ఉన్న ప్రేమానురాగాలు అధికారం చేపట్టి గద్దె ఎక్కిన తర్వాత చూపించడం లేదని టీపీసీసీ మెంబర్ జేబీ శౌరి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని చుంచుపల్లి మండలంలో జేబీ శౌరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తీరుపై కార్యకర్తలు, నాయకులు నిరుత్సాహం చెందుతున్నారన్నారు. పార్టీ పటిష్టత కోసం ఏళ్ల నుంచి పనిచేస్తున్న తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని, అందరిలో చులకనభావం ఎక్కువైపోయిందని అన్నారు. సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు ముక్తకంఠంతో అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని గోడు వెళ్లబోసుకున్నారు. పెత్తనం ఎక్కువైనప్పుడు ప్రతిఘటించడం తప్పదని, త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తీసుకునే నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉన్నామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో అల్లాడి నరసింహారావు, అజ్మీరా సురేశ్ నాయక్, గడ్డం రాజశేఖర్, మహ్మద్ గౌస్, షబానా, ఉస్మాన్ ఆలీ, ఉర్సు శివ, గుమ్మడి శ్రీను, ఏలూరి రాందాస్, హుస్సేన్, హరిసింగ్, శివ, మనోజ్, సంగు యాలాద్రి, బట్టు మురళి నాయక్, అరిగె గోపికృష్ణ, జమ్ముల రాజశేఖర్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, శివ, రమేష్, పుల్లయ్య, వాసంపెల్లి వినయ్, శశి, వంశీ, నవీన్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 26: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని, ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ఉపాధిహామీ కూలీలను కోరారు. మండలంలోని నాగారం, జగన్నాధపురంలో శుక్రవారం ఉపాధి కూలీలకు ఓటు హక్కు విలువను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏపీవో పోరండ్ల రంగా, సతీశ్, శంకర్ పాల్గొన్నారు.

కొమరారం పీహెచ్‌సీ తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ శిరీష

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 26: ఇల్లెందులోని కొమరారం పీహెచ్‌సీని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శిరీష శుక్రవారం తనిఖీ చేశారు. హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించారు. కాన్పుల వివరాలను సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

జూలూరుపాడు, ఏప్రిల్ 26 : మండలంలోని ఒంటిగుడిసె క్రాస్‌రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్ సమీపంలో ఎస్సై జీవన్‌రాజు వాహనాలను తనఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని వాహనదారులకు సూచించారు.

అనాథాశ్రమానికి వితరణ


నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

పాల్వంచ, ఏప్రిల్ 26 : మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరాకాలనీలో ఉన్న యువసేన అనాథ శరణాలయంలో గాంధీ ఫౌండేషన్ యూత్ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వితరణ చేశారు. పిల్లలకు దుస్తులు, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో శివ, ప్రవీన్, సోరను పాల్గొన్నారు.

30న కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

మణుగూరు టౌన్, ఏప్రిల్ 26: ఈ నెల 30న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షోను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 30న సాయంత్రం 5.00 గంటలకు కొత్తగూడెంలో జరిగే రోడ్ షోలో జిల్లావ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు.

ఆయిల్ పాం సాగులో జాగ్రత్తలు పాటించాలి

అశ్వారావుపేట, ఏప్రిల్ 26: ఎండలు మండుతున్నందున ఆయిల్‌పాం తోటల నిర్వహణలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ ఒక ప్రకటనలో సూచించారు. నీటి తడులను అందించకపోతే దిగుబడి తగ్గుతుందని పేర్కొన్నారు. రోజుకు లేత తోటలకైతే 150 నుంచి 165 లీటర్లు, ముదురు తోటలకైతే 250 నుంచి 300 లీటర్ల నీరు తప్పనిసరిగా అందించాలని వివరించారు. సిఫార్సులకు అనుగుణంగా పోషకాలు అందించాలని సూచించారు.

నర్సరీలు, పనుల పరిశీలన

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 26: మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ నర్సరీలను, ఉపాధి హామీ పనులను ఎంపీడీవో మహాలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. నిర్వాహకులు, సిబ్బందితో మాట్లాడారు.

నిబంధనలు పాటించాలి

పినపాక, ఏప్రిల్ 26: మండలంలోని మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఎంపీవో వెంకటేశ్వరరావు అన్నారు. వారితో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. ప్రజలకు పూర్తి స్థాయిలో స్వచ్ఛమైన నీటిని అందించాలని, కచ్చితంగా క్లోరినేషన్ చేయాలని చెప్పారు. చలివేంద్రాలకు కూడా స్వచ్ఛమైన నీటినే సరఫరా చేయాలన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల కమిటీ ఏర్పాటు

దమ్మపేట, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ 11 మందితో ఏర్పాటైంది. ఇందులో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఓసీ గనుల్లో పని భారం తగ్గించాలి

మణుగూరు టౌన్, ఏప్రిల్ 26: సింగరేణి మణుగూరు ఏరియాలోని ఓపెన్ కాస్ట్(ఓసీ) గనుల ఉద్యోగులపై పని భారం తగ్గించాలని గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం సంఘం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఉత్పత్తి లక్ష్య సాధన పేరుతో ఉద్యోగులపై యాజమాన్యం పని భారం పెంచుతున్నదని, తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని కార్